# నాగరిథన్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో పిల్లోడి సంగీత చందు దంపతుల కుమార్తె నాగరిథన్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరై చిన్నారి నాగరిథన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా పులిమామిడి రాజు చిన్నారి నాగరిథన్యఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. చిన్నారుల జన్మదిన వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుస్వాములు సుధాకర్ స్వామి, గోనె శంకర్ స్వామి, అజయ్ స్వామి, రవి స్వామి పాల్గొన్నారు. అలాగే బంధువులు తాలెల్మ ఈశ్వర్, రాము, పిల్లోడి రామ్ లక్ష్మణ్, పెట్లోళ్ల శివ, శ్రవణ్, పి.శివ, లోకేష్ తదితరులు, మిత్రులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారి నాగరిథన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని రాజీనామా చేయాలి సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ నేల నారాయణఖేడ్ పట్టణంలో సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించి రాజీవ్ గాంధీ చౌక్ వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ప్రధాని వెంటనే రాజీనామా చేయాలన్నారు. దీనిపై రాజీలేని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు.రాహుల్ గాంధీ పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో తీవ్ర లోపాలు సృష్టించి, లక్షలాది మంది ఓట్లను బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా తొలగిస్తోందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిగా బీజేపీకి తొత్తుగా మారి, ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనాపూర్‌లో టీఆర్పీ జెండా ఆవిష్కరణ

**మియాపూర్, అక్టోబర్ 8 (వాస్తవ తెలంగాణ):** బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గురువారం వనపర్తి జిల్లా మదనాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీఆర్పీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో మల్లన్న సమావేశమయ్యారు. రేపు జరగనున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో బహుజన వర్కర్స్ యూనియన్ (దీఔఖ) కత్తెర గుర్తుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కార్మికులకు గ్యారెంటీ కార్డులను అందజేసి, అందులోని హామీలను వివరించారు.అనంతరం బీసీ రాజ్యాధికార యాత్రను కొనసాగించిన మల్లన్న మార్గమధ్యంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మదనాపూర్ నుంచి చిన్నచింతకుంట వైపు పాదయాత్ర కొనసాగించారు.



# ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలి

## వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రభుత్వం పలు రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. అలిమ్కో శిబిరాల ద్వారా అవసరమైన ఉపకరణాలను అందిన్తున్నామని తెలిపారు. ప్రయాణం, సహాయకుడు, చదువుకు తోడ్పాటు కోసం వివిధ రకాల ఆర్థిక సహాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సాధారణ పాఠశాలలకు వెళ్లలేని పిల్లలకు భవిత కేంద్రాల్లో అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల ద్వారా వారికి విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు. భవిత కేంద్రాలకు కూడా రాలేని పిల్లల ఇళ్లకు వెళ్లి ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 63 మంది పిల్లలకు ఇంటివద్దే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. భవిత కేంద్రాల్లో విద్యనభ్యసించిన 46 మంది పిల్లలను తిరిగి సాధారణ పాఠశాలల్లో చేర్పించినట్లు వెల్లడించారు.భవిత కేంద్రాల నిర్వహణకు గత ఏడాది ప్రభుత్వం రూ.1.06 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే సమావేశం ఉద్దేశమన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరించాలని, వారి సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి ఎదిగేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సహాయ పర్యవేక్షణ అధికారి సుదర్శన్ మూర్తి, ఐఇ ఉ సీఎంఒ రాజు, ఏ ఎస్ ఓ నవీన్, మురళీమోహన్, మెదక్ మండల విద్యాధికారి శంకర్, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఐఆర్ఎఫ్పిలు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఇండోర్ బాడ్మింటన్ స్టేడియం ఏర్పాటు చేయాలి -- బాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు పి. విష్ణు కుమార్





**చేగుంట వాస్తవ తెలంగాణ సోమ ప్రవీణ్.08.10.2026** 2026--27 సంవత్సరానికి సంబంధించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్రస్థాయి బాడ్మింటన్ సెలక్షన్స్ హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించగా, చేగుంటకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి, చేగుంట బాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు పి. విష్ణు కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు కుమార్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయికి అర్హత సాధించాలంటే మొత్తం ఐదు రౌండ్లలో విజయం సాధించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే తాను మూడు రౌండ్లు మాత్రమే ఆడగలిగానని చెప్పారు. చేగుంటలో సరైన ఇండోర్ బాడ్మింటన్ స్టేడియం, అవసరమైన క్రీడా సదుపాయాలు లేకపోవడంతో స్థానిక క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.చేగుంట మండలంలో బాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ, సరైన మౌలిక వసతులు లేక వారి ప్రతిభ మరుగునపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చేగుంటలో ఇండోర్ బాడ్మింటన్ స్టేడియం ఏర్పాటు చేస్తే స్థానిక క్రీడాకారులకు నిరంతర శిక్షణతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం లభిస్తుందని తెలిపారు.

# క్షయ నిర్మూలనకు సమష్టి కృషి

## 2030 నాటికి టీబీ రహిత భారత్ లక్ష్యం. జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,ప్రతినిధి :-** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 13 టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 215 యాక్టివ్ టీబీ కేసులు ఉన్నాయని, బాధితులకు ఇంటి వద్దకే మందులు, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దగ్గు, తుమ్ముల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిక్షయ్ పోషణ యోజన కింద టీబీ బాధితులకు నెలకు రూ.1,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా టీబీ రోగులను దత్తత తీసుకుని పోషకాహారం అందించాలని కోరారు.గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేసి టీబీ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది టీబీ నిర్మూలనకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ, మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కర్షకుని కనులలో కన్నీళ్లు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు!

**కనీసం 15 రోజులైనా రైతులకు 12 గంటల విద్యుత్ ఇవ్వాలి. మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మాదేవేందర్ రెడ్డి.**

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** కరెంట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పంటలను కాపాడేందుకు కనీసం 15 రోజుల పాటు రోజుకు 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.రైతులకు సాగునీరు, విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ నిజాంపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం పంటలు కీలకమైన పొట్ట దశలో ఉన్నాయని, ఈ సమయంలో సాగునీరు అందితేనే పంటలు చేతికొచ్చి రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కనీసం మరో 15 రోజుల పాటు రోజుకు 12 గంటల విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తే రైతుల పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం రైతులకు కనీసం ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో లో-వోల్టేజీ, ట్రిప్పింగ్ సమస్యల



కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు."రైతులకు విద్యుత్ సమస్య వస్తే స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటే రైతుల సమస్యలను పట్టించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు.నియోజకవర్గంలోని రైతుల పంటలు ఎండిపోతుంటే పట్టించుకోకుండా ఇతర విషయాలపై దృష్టి పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు.మెదక్ నియోజకవర్గ రైతులు మీకు ఓటేయలేదా? ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నది వారి సమస్యలను పరిష్కరించేందుకే కదా?" అంటూ ప్రశ్నించారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్, సాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి బట్టి. విక్రమార్క గారు,అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, కనీసం 15 రోజుల పాటు 12 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే రైతుల పక్షాన మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండలంలోని సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,వివిధ గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీకాం విద్యార్థులకు అవగాహన సదస్సు



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు ప్రొఫెసర్ హుస్సేన్ మాట్లాడుతూ.. వాణిజ్య విభాగం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విభాగాధిపతి డాక్టర్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ.. కంప్యూటర్ అనువర్తనాలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా తదితర అంశాలకు సంబంధించిన కోర్సులు, విద్యా విధానం, పరీక్షల నిర్వహణ, విద్యా ప్రమాణాలపై వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీలత, శ్రీనివాస్, డాక్టర్ హరిత, రఫీక్, డాక్టర్ వామనమూర్తి, వెంకటేశం, డాక్టర్ సుధారాణి, డాక్టర్ అరుంధతి, మురళి, నరేష్‌కుమార్, నవీన్‌కుమార్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**చేగుంట వాస్తవ తెలంగాణ సోమ ప్రవీణ్ 08.10.2026** రామాయంపేట: వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సందర్భంగా రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన ఎఫ్ఆర్ఓ.. వన్యప్రాణులు, అటవీ సంపద మన పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని తెలిపారు.అడవులను నరికివేయకుండా పరిరక్షించడం, వన్యప్రాణులకు సహజ ఆవాసాలను కాపాడటం, అక్రమ వేటను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రకృతి, పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెరిగిందని అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



**చేగుంట వాస్తవ తెలంగాణ సోమ ప్రవీణ్.08.10.2026 చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గురువారం తొలి బతుకమ్మ సంబరాలు ఉత్సాహ భరితంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ పద్ధతిలో వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మలను మధ్యలో ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. బతుకమ్మ వేడుకలతో చేగుంట పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, యువతులు సైతం వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# సుధాకర్‌ను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు

**చేగుంట వాస్తవ తెలంగాణ సోమ ప్రవీణ్ 08.10.2026** చేగుంట:





ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పత్రికా విలేకరి కాశబోయిన సుధాకర్‌ను చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు గురువారం పరామర్శించారు. చేగుంటకు వచ్చిన ఆయన సుధాకర్ నివాసానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో కాలికి గాయం కావడంతో చికిత్స చేయించుకున్న సుధాకర్‌ను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు వాడుతూ, పూర్తిగా కోలుకునే వరకు తగినంత విశ్రాంతి తీసుకోవాలని వెంగల్ రావు తెలిపారు. సుధాకర్ త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుధాకర్ కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రుద్రారం పెద్దమ్మతల్లి ఆలయానికి రఫీ విరాళం





**చేగుంట వాస్తవ తెలంగాణ సోమ ప్రవీణ్ 08.10.2026** మెదక్ జిల్లా శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయాన్ని చేగుంట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ధూప, దీప, నైవేద్యాల నిర్వహణ కోసం తనవంతుగా రూ.5,000 విరాళంగా అందజేశారు. అలాగే ఆలయ నిర్వహణ ఖర్చుల కోసం ప్రతి నెల రూ.1,000 చొప్పున అందిస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రఫీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులతో సమస్యల పరిష్కారం

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ఎక్స్ టెన్షన్ లో డ్రైనేజీ పనులకు రూ. 6.92 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. గురువారం సాకేత్ ఎక్స్ టెన్షన్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. అదే విధంగా వంపుగూడలోని రెడ్డి కాలనీలోనూ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 22. 56 లక్షల నిధులను సైతం పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, టిల్లు యాదవ్ , ప్రభు గౌడ్,ప్రకాష్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగ శేషు, దాండ్ల మురళి, నాగరాజు , మల్లారెడ్డి, బాబురావు , శ్రీకాంత్ గౌడ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదులు.

### సోషల్ మీడియాలో అసత్య, అభ్యంతరకర పోస్టులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ కాంగ్రెస్ నాయకులు.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావుపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు, అభ్యంతరకర పోస్టులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణ, రూరల్ పోలీస్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆయన ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతో కొందరు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాల వల్ల ప్రజల్లో అనవసర గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు, అసభ్యకరమైన పోస్టులు చేస్తున్న వారిని గుర్తించి విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. సోషల్ మీడియాలో ఏదైనా సమాచారం ప్రచారం చేసే ముందు దాని వాస్తవికతను నిర్ధారించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆవారి రాజశేఖర్, మన్సూర్, నాయకులు కానుక భూపతిరాజు, ఆవారి శేఖర్, సాయిరాం, ఉమర్, సున్నం నరేష్, బాలరాజు, సంతోష్, నవీన్, అదిల్ పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి :-** పోలీస్ ఫ్లాగ్‌డేను పురస్కరించుకుని తెలంగాణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల విధులు, ప్రజాసేవ, ప్రజా భద్రత, పోలీసు--ప్రజల సంబంధాలను ప్రతిబింబించేలా ఎంట్రీలు ఉ ండాలన్నారు. 2025 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు తీసిన మూడు ఫొటోలు, మూడు నిమిషాల్లోపు షార్ట్‌ఫిల్మ్‌లను ఈ నెల 22లోగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పీఆర్ఓ సెక్షన్‌లో అందజేయాలని సూచించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన మూడు ఫొటోలు,మూడు షార్ట్‌ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. వివరాలకు పీఆర్ఓ 8712529742ను సంప్రదించాలన్నారు.




# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 6 లక్షలు క్లెయిమ్

**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ/** / శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ చేసిన వ్యక్తి కుటుంబానికి 6 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బొమ్మల చంద్రయ్య శ్రీరామ్ కంపెనీలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసి సంవత్సరానికి 16 వేల రూపాయలు చెల్లించేవారు. గత జూన్ నెలలో అతను ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించడంతో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వారు నామిని అయినా ఆయన భార్య బొమ్మల మంజులకు సిఈ భాస్కర్, ఏజీఎం రాఘవేందర్ 6 లక్షల ప్లెయిన్ చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి లైఫ్ ఇన్సూరెన్స్ ఎంతో ముఖ్యమని తెలిపారు అనుకోని పరిస్థితుల్లో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతుందని తెలిపారు. అందుకు అనుగుణంగా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయడంతో కుటుంబానికి ఆర్థిక రక్షణతో పాటు పాలసీ మెచ్యూరిటీ టైంలో కూడా డబ్బులు వస్తాయని వారు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్లకు ఇతర కంపెనీల కంటే మెరుగైన సేవలు తెలిపారు. కస్టమర్లను రెన్యువల్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్రాంచ్ మేనేజర్ మహేష్, డెవలప్మెంట్ ఆఫీసర్లు భాస్కర్, ప్రేమేష్ గౌడ్,, రామా గౌడ్ సత్యం గౌడ్, అనసూయ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారి సువిక్ష నందనకు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్

### కేవలం 2 నెలల 13 రోజుల వయసులోనే అరుదైన ఘనత

**వాస్తవ తెలంగాణ టేక్మాల్ న్యూస్.** టేక్మాల్: చిన్నారి లింగంపల్లి సువిక్ష నందన అత్యంత పిన్న వయసులోనే అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పింది. కేవలం 2 నెలల 13 రోజుల వయసులోనే సహాయంతో నిటారుగా ఉన్న స్థితిలో తలను పైకి ఎత్తడం, ఇరువైపులా సులువుగా తిప్పడం వంటి ప్రత్యేక శారీరక సామర్థ్యాన్ని ప్రదర్శించినందుకు గాను ప్రతిష్టాత్మక 'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' సంస్థ సువిక్ష నందన ప్రతిభను అధికారికంగా గుర్తించింది. చిన్నారి ప్రదర్శించిన అద్భుతమైన తల నియంత్రణ, మెడ బలం, సమతుల్యత, సమన్వయం వంటి అంశాలను నిశితంగా పరిశీలించిన అనంతరం రికార్డు నిర్వాహకులు ఈ ఘనతను ధృవీకరించారు. ఈ సందర్భంగా సువిక్ష నందనకు వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, రికార్డ్ హోల్డర్ గుర్తింపు పత్రం, మెడల్ మరియు ప్రత్యేక అవార్డును ప్రదానం చేశారు.

**వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులుగా తల్లిదండ్రులు**

సువిక్ష నందన తల్లిదండ్రులైన లింగంపల్లి రజిత, జనార్ధన్‌లు ఇద్దరూ తెలంగాణ వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారులుగా (ఏఈఓలు) విధులు నిర్వహిస్తున్నారు. తల్లి రజిత టేక్మాల్ మండలం ఎలకుర్తి క్లస్టర్ అధికారిగా, తండ్రి జనార్ధన్ నార్సింగి మండలం జప్తిశివనూరు క్లస్టర్ అధికారిగా పనిచేస్తున్నారు. వీరి స్వగ్రామం పాపన్నపేట మండలం చీకోడ్ అయినప్పటికీ, ఉ ద్యోగ రీత్యా ప్రస్తుతం మండల కేంద్రమైన టేక్మాల్‌లో నివాసముంటున్నారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటూనే, పాప శారీరక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఈ ఘనత సాధించేలా ప్రోత్సహించారు.

**అమ్మ రజిత మాటల్లో...**

"ప్రతిరోజూ మా పాపకు కేవలం ఒక్క నిమిషం పాటు బోర్లా పడుకునేలా చిన్న వ్యాయామం చేయించేవాళ్లం. ఇలా నిత్యం ప్రాక్టీస్ చేయించడం వల్ల మా పాప ఇంత గొప్ప రికార్డు సాధిస్తుందని అసలు ఊహించలేదు. సువిక్ష నందన ప్రపంచ రికార్డు సాధించడం చూస్తుంటే ఒక తల్లిగా నా ఆనందానికి అవధులు లేవు. ఇది మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. తల్లిదండ్రులంతా తమ పిల్లలు మేల్కొని ఉన్న సమయంలో పెద్దల పర్యవేక్షణలో తగిన విధంగా కొద్దిసేపు టమ్మీ టైమ్ చేయించాలి. చిన్న చిన్న ప్రయత్నాలే పిల్లల ఎదుగుదలలో గొప్ప మలుపులు అవుతాయి'' అని తల్లి రజిత పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యుల హర్షం**

సువిక్ష నందన సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చిన్నారి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# తైక్వాండ్ పోటీలలో నేరెడ్మెట్ జూనియర్ కళాశాల కు పథకాల పంట..

### గోల్డ్, సిల్వర్ మెడల్ గ్రహీతలు, సై తెలంగాణ రెడ్డి, రాజ్ తేజ.

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ మల్కాజిగిరి నేరేడ్మెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్కాజిగిరి నుండి ఇద్దరు విద్యార్థులు సై తెలంగాణ రెడ్డి ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం ఫస్ట్ ఇయర్ మరియు రాజ్ తేజ ఒకేషనల్ సెకండ్ ఇయర్ నుండి జిల్లా స్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొని వరుసగా ప్రథమ స్థానం మరియు ద్వితీయ స్థానం పొందారు. క్రీడల్లో రాణించినందుకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉ మాదేవి మరియు అధ్యాపక బృందం ఫిజికల్ డైరెక్టర్ పథకాలు సాధించినా క్రీడాకారులను అభినందించడం జరిగింది. దీనిలో భాగంగా సైతెలంగాణ రెడ్డి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక కావడం పై కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.







Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# బతుకమ్మ నిమజ్జనం... భక్తితో సాగాలి : ఎంపీడీవో సంకీర్త్



**పినపాక, అక్టోబర్ 08, వాస్తవ తెలంగాణ** ప్రకృతిని, నీటి వనరులను ఆరాధించే పండుగ బతుకమ్మ. పినపాక మండల పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాలు, గ్రామాల్లోని చెరువులు కలుషితం కాకుండా సద్దుల బతుకమ్మ నిమజ్జన సమయంలో ప్రజలు పరిశుభ్రతా నియమాలను పాటించాలని ఎంపీడీవో సంకీర్త్ మండల ప్రజలను కోరారు. బతకమ్మ పండుగ మొదలవుతున్న నేపథ్యంలో బతుకమ్మలను గునుగు, తంగేడు, కట్ల, గుమ్మడి తదితర సహజసిద్ధమైన స్థానిక పూలతోనే పేర్చాలని, థర్మాకోల్, ప్లాస్టిక్ బేస్‌లు, కృత్రిమ రంగుల కాగితాలను ఉపయోగించకూడదని సూచించారు. గౌరమ్మ తయారీలో పసుపు లేదా సహజ మట్టిని మాత్రమే ఉపయోగించాలని, రసాయన రంగులతో కూడిన విగ్రహాలను నివారించాలని, సద్దులు, ప్రసాదాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా స్టీల్ డబ్బాలు, విస్తరాకుల్లో తీసుకురావాలని అన్నారు. బతుకమ్మను గోదావరిలో లేదా చెరువుల్లో నిమజ్జనం చేసే ముందు పూల కట్టలకు ఉపయోగించిన ప్లాస్టిక్ దారాలు, వైర్లు, పిన్నులు తదితరాలను తప్పనిసరిగా తొలగించాలని, వెలిగించిన దీపాలను తీరంలో సురక్షిత ప్రదేశంలో ఉంచాలని, పూజా సామగ్రి తెచ్చిన కవర్లు, పాల ప్యాకెట్లు, ఖాళీ బాటిళ్లు తదితర వ్యర్థాలను నీటిలో పడేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తబుట్టల్లో వేయాలని కోరుతున్నారు. సద్దులు, వాయినాలు పంచుకున్న అనంతరం ప్లాస్టిక్ గ్లాసులు, అరటి తొక్కలు, విస్తరాకులు పూల వ్యర్థాలను తొలగించే గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు గోదావరి నది, వాగులు, చెరువుల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా మెలగాలని మండల ప్రజలను కోరారు.

# రామిడి స్వప్న విజయ్ రెడ్డి అద్వర్యం లో కీసర డివిజన లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..






**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కీసర డివిజన్ పరిధిలోని కీసర గ్రామంలో నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజపాలనా లో పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిస్తుంది అనడానికి ఇది ఒక నిదర్శనం అని నాయకులు అన్నారు. పదేళ్ల బి అర్ ఎస్ పాలనలో రేషన్ కార్డుల పంపిణీ కి నోచుకోలేదు అని కీసర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామీడి స్వప్నా విజయ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామిడి స్వప్న విజయ రెడ్డి, జనరల్ సెక్రటరీ తటాకం లక్ష్మణ్ శర్మ, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పిన్నింటి కృష్ణారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు కాజా మైనుద్దీన్, అన్వర్ పాషా, మాజీ మండలాధ్యక్షుడు తటాకం వెంకటేష్ శర్మ, కీసర మండల మాజీ బీసీ సెల్ అధ్యక్షులు చిక్కుడు రమేష్ ముదిరాజ్, కీసర మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చినిగిని నరసింహా, మహిళా నాయకులు అరుంధతి, సంఘరి లత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి సాయిలు, ముద్దం వెంకటేష్ యాదవ్, రమేష్ గుప్తా, మచ్చని జంగయ్య యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ చారి, మరియు గ్రామస్తులు మహిళలు యువ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

## సంక్షేమ పథకాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలి



**నందిగామ: వాస్తవ తెలంగాణ** . :అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యకు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు 2019 నుంచి వేతనాలు పెరగలేదని, అదే సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని నాయకులు తెలిపారు. వివిధ యాప్‌లను ప్రవేశపెట్టడం ద్వారా అంగన్వాడీలపై పని భారం మరింత పెరిగిందన్నారు. వేతనాల పెంపు కోసం అంగన్వాడీలు అనేక పోరాటాలు నిర్వహించడంతో ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి, 2024 జూలై నుంచి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని, దీనికి సంబంధించిన మినిట్స్ కాపీ కూడా అందించిందని తెలిపారు. 2026 మార్చి 2న జరిగిన ఆందోళన అనంతరం మార్చి 10న ఐసీడీఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్ నాయకులతో చర్చించి, ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలోనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు వేతనాల పెంపుపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులందరికీ పీఆర్సీ అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అంగన్వాడీలకు కూడా వెంటనే వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పథకాలను అంగన్వాడీలకు అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ పిల్లలకు 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడీలు, వారి కుటుంబ సభ్యులకు వితంతు, వృద్ధాప్య పెన్షన్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని తెలిపారు. అంగన్వాడీల పిల్లలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఎలాంటి అనవసర షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్లకు సంబంధించిన జీఓ నంబర్ 5ను సవరించాలని, పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలన్నింటినీ మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. మెర్జింగ్ చేసిన కేంద్రాల్లోని మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు**

1. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి. 2. గ్రామీణ ప్రాంత అంగన్వాడీలకు, వారి కుటుంబ సభ్యులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

# బిఆర్ఎస్ కార్యకర్త సాయిలు పార్థివ దేహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి నివాళి

## కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :–** మెదక్ మండలం పేరూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సాయిలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి గురువారం పేరూరు గ్రామానికి చేరుకుని సాయిలు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిలు అంత్యక్రియల్లో పాల్గొన్న పద్మా దేవేందర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం కల్పించి ఓదార్చారు. సాయిలు మృతి బాధాకరమని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంటమెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, షాకీర్, యాదగౌడ్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా కఠిన సేవ పథకం అందుకున్న సీఐ వెంకటేశ్వర్లు



**పినపాక, అక్టోబర్ 08, వాస్తవ తెలంగాణ** పినపాక మండలం ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు కఠిన సేవ పథకాన్ని అందుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వర్లు ఈ పథకాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పోలీస్ శాఖకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ పథకాన్ని అందజేశారు. కఠిన పరిస్థితుల్లోనూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించారని ఎస్పీ కొనియాడారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. ఉన్నతాధికారుల నుంచి గుర్తింపు పొందడం పట్ల సీఐ వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని సీఐ వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

# నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి..



**శ్రీకాళహస్తి, వాస్తవ తెలంగాణ** :.శ్రీకాళహస్తి ప్రాంతంలో నేరాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని నూతన డిఎస్పి పావని తెలిపారు. గురువారం ఆమె డిఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నేరాలను నియంత్రించడానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రౌడీయిజం, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడతామని, ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. సిబ్బంది సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఇక్కడ డిఎస్పీగా ఉండిన నరసింహమూర్తి గూడూరుకు బదిలీ అయ్యారు...

## నానా పటేకర్.. తెలుగులో మోహన్ బాబే..

నానా పటేకర్ కు నేషనల్ అవార్డు తెచ్చిపెట్టిన సినిమా 'క్రాంతివీర్'. అందులో ప్రతాప్ తిలక్ పాత్రలో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. నానా పటేకర్.. హిందీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. కళ్లలో కోపం, డైలాగ్ డెలివరీలో బేస్, ఒక్క చూపుతోనే సీన్ ను డామినేట్ చేసే నటన ఆయన సొంతం. అయితే నానా పటేకర్ కెరీర్ కు, మన తెలుగు సినిమాకు ఒక ఆసక్తికరమైన కనెక్షన్ ఉంది. ఆయన చేసిన ఒక ఐకానిక్ పాత్ర తెలుగులో రీమేక్ అయినప్పుడు.. అలాగే మరో హిట్ క్యారెక్టర్ ను రీమేక్ చేయాలని ప్లాన్ చేసినప్పుడు.. ఈ రెండుసార్లూ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు పేరే ఫస్ట్ ఆప్షన్ గా వినిపించడం విశేషం. నానా పటేకర్ కు నేషనల్ అవార్డు తెచ్చిపెట్టిన సినిమా 'క్రాంతివీర్'. అందులో ప్రతాప్ తిలక్ పాత్రలో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత అదే సినిమాను తెలుగులో 'పుణ్యభూమి నా దేశం' పేరుతో రీమేక్ చేశారు. ఏ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో మీనా హీరోయిన్ గా వచ్చిన ఈ సినిమాలో నానా పాత్రను మోహన్ బాబు పోషించారు. హిందీలో నానా చూపించిన ఆ ఇంటెన్సిటీని, వాయిస్ పవర్ ను తెలుగులో మోహన్ బాబు తనదైన శైలిలో పండించారు. సీరియస్ పాత్రలు మాత్రమే కాదు, కామెడీ కూడా అదరగొట్టగలనని నానా నిరూపించిన సినిమా 'వెల్కమ్'. అందులో ఉదయ్ శెట్టి అనే గ్యాంగ్ స్టర్ పాత్రలో ఆయన టైమింగ్ బాగా వర్కౌట్ అయింది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేయాలని భావించినప్పుడు, ఆ ఉదయ్ శెట్టి పాత్రకు కూడా మోహన్ బాబే కరెక్ట్ అని మేకర్స్ అనుకున్నారు. అప్పట్లో అక్షయ్ కుమార్ పాత్రకు నాగచైతన్య, అనిల్ కపూర్ క్యారెక్టర్ కు రియల్ స్టార్ శ్రీహరి పేర్లు గట్టిగా వినిపించాయి.కానీ కొన్ని కారణాల వల్ల ఆ 'వెల్కమ్' రీమేక్ సెట్స్ పైకి వెళ్లలేదు. ఒకవేళ ఆ ప్రాజెక్ట్ ఓకే అయి ఉంటే మాత్రం నానా పటేకర్ చేసిన రెండు భిన్నమైన పాత్రలను (ఒకటి సీరియస్ సోషల్ డ్రామా, మరొకటి ఫుల్ కామెడీ) మోహన్ బాబు చేసిన అరుదైన రికార్డ్ ఉండేది. నటుడిగా నానా రేంజ్ ఏంటో చెప్పడానికి ఆ రెండు పాత్రలే బెస్ట్ ఎగ్జాంపుల్స్ గా నిలుస్తాయి. ఈ ఇద్దరు నటుల మధ్య ఇలాంటి సింక్ కుదరడం యాదృచ్ఛికం ఏమీ కాదు. ఇద్దరి ప్రధాన బలం డైలాగ్ డెలివరీనే. సీరియస్ ఎపిసోడ్స్ లో వాయిస్ తో ఆ బరువు తీసుకురావడం, కోపాన్ని స్క్రీన్ మీద ఎలివేట్ చేయడం, అదే సమయంలో అలవోకగా కామెడీకి షిఫ్ట్ అవ్వడం.. ఈ రెండు లక్షణాలు నానా, మోహన్ బాబు ఇద్దరిలోనూ మెండుగా ఉన్నాయి. అందుకే నానా క్యారెక్టర్ ను తెలుగులోకి తేవాలనుకున్నప్పుడు మోహన్ బాబు పేరు సరిపోతుంది అనిపిస్తుంది.



## రాజమౌళి ఒక సీన్ ను అంత పర్ఫెక్ట్ గా ఎలా తీస్తాడు?

ఆయన సీక్రెట్ ఏంటో తెలిసిపోయింది... రాజమౌళి అంటే ఒక బ్రాండ్. మొదటి సినిమా నుంచి తన కష్టాన్ని నమ్ముకొని రికార్డులను తిరగరాస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలిచాడు.రాజమౌళి అంటే ఒక బ్రాండ్. మొదటి సినిమా నుంచి తన కష్టాన్ని నమ్ముకొని రికార్డులను తిరగరాస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలిచాడు. తన సినిమాలో ప్రతి సన్నివేశం ప్రేక్షకుడిని కట్టిపడేస్తుంది. అనవసరమైన సీన్స్ కనిపించవు. రాజమౌళి డైరెక్షన్ చాలా అద్భుతంగా ఉంటుంది. అంత పర్ఫెక్ట్ గా ఆయన ఒక సన్నివేశాన్ని ఎలా డిజైన్ చేస్తాడు? తన సక్సెస్ ల వెనుక దాగివున్న సీక్రెట్ ఏంటి? 3 వర్క్ షాప్స్ ఌ హ్యాండీ క్యామ్స్ తో షూట్. ఒక సన్నివేశాన్ని చిత్రీకరించేటప్పుడు ఆయన ఒకటికి పది సార్లు దానికి రిహార్సల్స్ చేసుకుంటాడు. ఒకసారి స్క్రిప్ట్ ఫైనల్ అయ్యాక తన డైరెక్షన్ టీమ్ ను పెట్టుకొని వర్క్ షాప్ కండక్ట్ చేస్తూ హ్యాండిక్యామ్ కెమెరాతో షూట్ చేస్తాడు. దీనివల్ల ఆ సన్నివేశంలో ఎలాంటి కెమెరా యాంగిల్స్ వాడాలి, ఆర్టిస్టులు ఎక్కడ నిలబడాలనే విషయంలో క్లారిటీ వస్తుంది. ఇలా చేయడం వల్ల సెట్ కి వెళ్ళాక ఎలాంటి గందరగోళం ఉండదు. ఆర్టిస్టులు సెట్ లోకి అడుగుపెట్టగానే రాజమౌళి తనే స్వయంగా ఆ సీన్స్ లో నటించి చూపిస్తాడు. ఇలా ప్రతి సన్నివేశం తెరకెక్కించడానికి ముందు ఒకటి రెండు సార్లు రిహార్సల్స్ చేసి చూసుకోవడం మంచి పద్ధతి.ఎమోషనల్ హై ఇవ్వడం. అలాగే సినిమాలో వచ్చే కోర్ ఎమోషన్ సీన్స్ ఎలా ఎలివేట్ చేయాలి. దాని తర్వాత వచ్చే ఎలివేషనల్ సీన్స్ ను ఎలా ప్రజెంట్ చేయాలి అనేది రాజమౌళికి తెలిసినంత గొప్పగా ఇంకెవరికి తెలియదు. తన మూవీస్ లో ఎమోషనల్ సన్నివేశాలతో హై ఫీల్ ఇస్తాడు. రాజమౌళి హార్డ్ వర్క్ ను మాత్రమే నమ్ముకున్నాడు. అందుకే ఆయన 24 గంటలు సినిమా గురించే ఆలోచిస్తాడు తప్ప అతనికి వేరే వ్యాపకం లేదు. ఈరోజు పాన్ ఇండియా ప్రేక్షకులు రాజమౌళి సినిమా కోసం ఎదురుచూస్తున్నారు అంటే సినిమా ఇండస్ట్రీ మీద రాజమౌళి తన రాజ ముద్రను ఎంత బలంగా వేశాడో మనం అర్థం చేసుకోవచ్చు. సినిమా పోస్టర్ మీద రాజమౌళి పేరు కనిపించిందంటే చాలు ప్రేక్షకుడు ధైర్యంగా వెళ్లి సినిమా చూడచ్చనే ఒక నమ్మకాన్ని సంపాదించుకున్నాడు. ప్రేక్షకుడి కండ్లల్లో ఆనందం. మొదటి రోజు తన సినిమాని చూసే ప్రేక్షకుడి కండ్లల్లో ఆనందాన్ని చూడాలని వాళ్ళు పొందే అనుభూతి చాలా ఫ్రెష్ గా ఉండాలని, క్వాలిటీ సినిమాను అందించడానికి తను ఎక్కువగా కష్టపడతాడు.సినిమా తీయడం ఒక ఎత్తు అయితే, ప్రేక్షకుడి హృదయంలో చిరస్మరణీయంగా నిలిచిపోయేలా సినిమాను తీయడం మరొక ఎత్తు. రాజమౌళి నుంచి వచ్చిన సినిమా 100% ప్రేక్షకుడిని ఎంటర్టైన్ చేయాలి. అందులో ఏ ఒక్క సన్నివేశానికి ప్రేక్షకుడు డిసప్పాయింట్ అయినా రాజమౌళి కి నచ్చదు. పర్ఫెక్షన్ కోసం ప్రతి సన్నివేశాన్ని చెక్కుతుంటాడు. అందుకే అతన్ని 'జక్కన్న' అంటారు



## కన్నడ మూవీ టీజర్... తెలుగు రాష్ట్రాల్లో చర్చ

సోషల్ మీడియా వల్ల భాష ఏదైనా, సినిమా ఏదైనా అందరి వద్దకు చేరుతుంది. కంటెంట్ బాగుంటే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ కావడం ఈమధ్య కాలంలో చూస్తూనే ఉన్నాం.సోషల్ మీడియా వల్ల భాష ఏదైనా, సినిమా ఏదైనా అందరి వద్దకు చేరుతుంది. కంటెంట్ బాగుంటే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ కావడం ఈమధ్య కాలంలో చూస్తూనే ఉన్నాం. తాజాగా సోషల్ మీడియాలో కన్నడ కొత్త మూవీ 'వసుదైవ కుటుంబకం' టీజర్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. కన్నడ స్టార్ హీరో ధృవ సర్జా ముఖ్య పాత్రలో నటించిన మూవీ. ఈ సినిమాకు నంద సుధీర్ దర్శకత్వం వహిస్తున్నాడు. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన పొగరు సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. అందుకే సినిమాను ఏమాత్రం ఛాన్స్ తీసుకోకుండా భారీ బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా రూపొందిస్తున్నట్లుగా నిర్మాతలు చెప్పుకొచ్చారు. తాజాగా హీరో ధృవ సర్జా పుట్టిన రోజు సందర్భంగా వసుదైవ కుటుంబకం సినిమా నుంచి టీజర్ను వదిలారు. ఆ టీజర్ విడుదలైన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో చర్చ మొదలైంది. ధృవ సర్జా హీరోగా వసుదైవ కుటుంబకం... ధృవ సర్జా ఫ్యాన్స్‌తో పాటు, కన్నడ సినీ ప్రేక్షకులు వసుదైవ కుటుంబకం సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. ఫ్యామిలీ విలువలు ఉండబోతున్న సినిమా అని, మంచి మాస్ యాక్షన్ ఉండే సినిమాగా కూడా ఉంటుందని వారు భావిస్తున్నారు. ఇదే సమయంలో తెలుగు ప్రేక్షకులు మాత్రం ఈ టీజర్ చూసిన తర్వాత ఎక్కడో చూసినట్లు ఉందే అని చర్చించుకుంటున్నారు. ఈ సినిమాను ప్రధానంగా మహేష్ బాబు హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన 'శ్రీమంతుడు' సినిమాతో పోల్చుతున్నారు. అందుకు చాలా కారణాలు సైతం ఉన్నాయి. శ్రీమంతుడు అనగానే మహేష్ బాబు సైకిల్ పై ఉన్న పిక్చర్ మన మైండ్‌లోకి వస్తుంది. తాజాగా విడుదలైన వసుదైవ కుటుంబకం సినిమా టీజర్‌లోనూ హీరో ధృవ సర్జా సైకిల్ పై కనిపించాడు. పైగా శ్రీమంతుడు సినిమాలో ఎలా అయితే పల్లెటూరులో మహేష్ బాబు సైకిల్ పై తిరుగుతాడో అదే విధంగా ధృవ సర్జా పల్లెటూరు రోడ్డు మీద సైకిల్ రైడ్ చేస్తున్నాడు. మహేష్ బాబు శ్రీమంతుడు సినిమాతో... ఇక శ్రీమంతుడు సినిమాలో ఒక కుస్తీ ఫైటర్స్‌తో యాక్షన్ సీన్ ఉంటుంది. అలాంటిదే ఈ సినిమాలోనూ ఉండేలా ఉంది. అయితే టీజర్‌లో కుస్తీకి రమన్ని మల్లయోధుడు పిలిస్తే ఫ్యామిలీ కోసం వచ్చాను అనే డైలాగ్ ఉంది. ఇక శ్రీమంతుడు థీమ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను ఉన్నది ఉన్నట్లుగా దించి ఈ టీజర్ కు వాడేశారు. టీజర్ విన్న ఏ తెలుగు వారు అయినా ఇది శ్రీమంతుడు మ్యూజిక్ అని ఈజీగా చెప్పేయవచ్చు. అందుకే ఈ సినిమాను శ్రీమంతుడు సినిమాకు రీమేక్ అంటున్నారు. మహేష్ బాబు శ్రీమంతుడు సినిమా వచ్చి దాదాపుగా 11 ఏళ్లు అవుతున్న విషయం తెల్సిందే. అప్పట్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శ్రీమంతుడు అన్ని భాషల్లోనూ ఓటీటీలో అందుబాటులో ఉంది. ఓటీటీల కారణంగా శ్రీమంతుడు సినిమాను కన్నడ ప్రేక్షకులు సైతం చూసే ఉంటారు. ఈ పదేళ్ల కాలంలో కన్నడ ప్రేక్షకులు చాలా సార్లు శ్రీమంతుడు సినిమాను చూసి ఉంటారనే చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది.




## చరణ్ నెక్స్ట్.. టార్గెట్ ఫిక్స్ అయినట్లేనా..



అంటే ఈ దసరాకు చరణ్– సుకుమార్ సినిమా అఫీషియల్ గా మొదలయ్యే ఛాన్స్ ఉందన్నమాట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది. రామ్ చరణ్ తో సుకుమార్ సినిమా అంటే.. రంగస్థలం మూవీకి మించిన అంచనాలు కచ్చితంగా ఉంటాయి. ఇప్పుడు ఆ కాంబో మళ్లీ సెట్స్ పైకి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. సినిమా ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, ఎప్పుడు రిలీజ్ చేయాలనే విషయంలో కూడా సుకుమార్ క్లియర్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నారనే టాక్ వినిపిస్తోంది. పెద్ది తర్వాత చరణ్ చేస్తున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. అయితే రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ఇప్పుడు ఆ సినిమాకు సంబంధించిన లాంచింగ్ పై ఇన్ఫర్మేషన్ బయటకు వచ్చింది. దసరా సందర్భంగా ఈ నెల 16 నుంచి 20 మధ్యలో సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అంటే ఈ దసరాకు చరణ్– సుకుమార్ సినిమా అఫీషియల్ గా మొదలయ్యే ఛాన్స్ ఉందన్నమాట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది. లాంచింగ్ తర్వాత కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభించి.. నాన్ స్టాప్ గా షూటింగ్ కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దాదాపు ఏడాదిలో సినిమాను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారట. ఇక డిసెంబర్ లో షూటింగ్ మొదలై ఏడాదిలోపే సినిమా పూర్తయితే.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మంచి ఛాన్స్ ఉంటుంది. అందులో కూడా 2028 సంక్రాంతి లేదా సమ్మర్ ను టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాలీవుడ్ లో చర్చ జరుగుతోంది. అంటే సినిమా లాంచింగ్ నుంచి రిలీజ్ వరకు ముందుగానే ఓ టైమ్ లైన్ పెట్టుకుని టీమ్ వర్క్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాజెక్టుపై అంచనాలు పెరగడానికి మరో రీజన్ సుకుమార్ గత సినిమాలే. పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా రేంజ్ లో తన మార్క్ చూపించిన ఆయన.. ఇప్పుడు చరణ్ మూవీని ఎలాంటి స్టోరీతో రూపొందిస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. రంగస్థలంలో చరణ్ ను పూర్తిగా కొత్త యాంగిల్ లో చూపించిన సుకుమార్.. ఈసారి కూడా అలాంటి కొత్త ట్రీట్మెంట్ తో వస్తారా అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించి మైత్రీ మూవీ మేకర్స్ గతంలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసింది. చరణ్, సుకుమార్ కలిసి కనిపించడంతో పాటు రెండు గుర్రాలు ఉన్న ఆ పోస్టర్ అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో సినిమా స్టోరీపై అప్పటి నుంచి రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పుడున్న ఇన్ఫో ప్రకారం చూస్తే.. దసరాకు లాంచింగ్, డిసెంబర్ లో షూటింగ్ స్టార్టింగ్, ఏడాదిలోపు షూటింగ్ కంప్లీట్.. ఆ తర్వాత 2028లో రిలీజ్. అదే నిజమైతే చరణ్– సుకుమార్ సినిమా రిలీజ్ టార్గెట్ దాదాపు ఫిక్స్ అయినట్టే. మరి అందులో నిజమెంతో వేచి చూడాలి

## మహేష్ X లోకేష్ కనగరాజ్.. సరికొత్త రూమర్!

సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పుడు గ్లోబల్ సినిమాకి తన 'వారణాసి'తో పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమా తర్వాత డెఫినెట్ గా మహేష్ సినిమాల విషయంలో మరింత ఆసక్తి నెలకొంటుంది. అయితే అందుకు తగ్గట్టుగానే మహేష్ లైనప్ కి సంబంధించి క్రేజీ బజ్ ఇపుడు వినిపిస్తుంది.ఇటీవల కోలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ అల్లు అర్జున్ తో చేయాల్సిన సినిమా మహేష్ తో చేస్తాడని పలు రూమర్స్ వచ్చాయి కానీ అందులో ఎలాంటి నిజం లేదు. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ తో సంబంధం లేకుండా పూర్తిగా మహేష్ కోసం లోకేష్ ఓ సబ్జెక్టు రెడీ చేస్తున్నట్టుగా క్రేజీ రూమర్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి.సో ఆ సినిమా తర్వాత ఈ సినిమా ఉండొచ్చేమో అనుకోవాలి. ప్రస్తుతానికి ఈ కాంబినేషన్ ఇంకా చర్చల దశలోనే ఉన్నట్టు తెలుస్తుంది. లోకేష్, మహేష్ కి తన స్క్రిప్ట్ రెడీ అయ్యాక నరేషన్ ఇవ్వనున్నాడట. మరి ఇది కానీ వర్క్ అయితే మాత్రం ఫ్యాన్స్ కి పండుగే అని చెప్పవచ్చు

